జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
సోమవారం | 20 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 7

## మల్లేశం గౌడ్ కు రాష్ట్ర స్థాయి పురస్కారం

హర్షం వ్యక్తం చేసిన జిల్లా పోలీసులు




3 లో

# ప్రజల్లో ఉండండి.. కలిసి ముందుకు సాగండి

- సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకు వస్తా
- కమీషన్ల కోసమే గత పభుత్వ పనులు
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**సిద్దిపేట, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):-** పార్టీలు అన్నాక గ్రూపులు అత్యంత సహజమని, కానీ సమయం వచ్చినప్పుడు లక్ష్యం కోసం ఒక్కటిగా ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. ప్రజాపాలనలో సాగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే ద్యేయంగా ముందుకు సాగాలన్నారు. నేను మీతోనే ఉంటా,సిద్దిపేట మాకు ఎంతో ఇచ్చింది, అభివృద్ధి కోసం ఎన్ని నిధులు కావాలన్నా ముఖ్యమం త్రిని అడిగి తీసుకువస్తా....సిద్దిపేట మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయటమే ముందున్న కర్తవ్యం అన్నారు. ఆదివారం నాడు కాంగ్రెస్ నాయకులు అలకుంట మహేందర్ ఆధ్వర్యంలో నియోజక వర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు నేతృత్వంలో పట్టణంలోని 8వ వార్డు బీఆర్ ఎస్ కు చెందిన నాగరాజు

మిగతా 2లో..



# సత్తా చాటి జాతీయస్థాయికి ఎదగాలి




- ఇక్కడి మట్టిబిడ్డ బ్లూ జర్సీ వేసుకోవాలి
- వచ్చే యేడు నుండి ఉమెన్స్ క్రికెట్ టోర్నీ
- నిజ జీవితంలోనూ ఆల్ రౌండర్ గా ఎదగాలి
- ఉత్కంఠగా ఫైనల్ పోరు
- బహుమతులు అందించిన మాజీ మంత్రి హరీష్ రావు

6 లో

# చదువుకోండి... సౌకర్యాలు కల్పిస్తాం

డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి: జిల్లా కలెక్టర్ హైమావతి



2 లో



# చదువుకోండి...సౌకర్యాలు కల్పిస్తాం

## డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): కష్టపడి చదువుకోవాలి... ఎలాంటి సౌకర్యాలు కల్పించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ హైమవతి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం సిద్దిపేట పట్టణంలో పలు వసతి గృహాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిద్దిపేట పట్టణంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ వెనుక ప్రాంతంలో గల షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి డార్మెటరీ గదులు అన్నీ తిరిగి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సౌకర్యాలు ఉన్నాయా, భోజనం వసతి ఎలా ఉంది అని ఆరా తీశారు. హాస్టల్ లో తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బాధపడవద్దని బాగా చదువుకోవాలని ఎలాంటి సదుపాయాలనైనా ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని తెలిపారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు నిర్వహించబోయే వెల్ఫేర్ వీక్ ను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బాలికల భద్రత అతి ముఖ్యమని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరమైన భోజనం, వసతి కల్పించాలని వార్డెన్ కి తెలిపారు. అంతకుముందు సిద్దిపేట పట్టణంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ – ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ బాలుర హాస్టల్ కాంప్లెక్స్, సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని బిసి వెల్ఫేర్ బాలుర వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు.

# ముడి సరుకుల ధరలు పెరుగుతున్నాయి

## పనుల ధరలు పెంచండి



సిద్దిపేటఅర్బన్,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): యుద్ధ పరిణామాల వలన పిఓపి కి సంబంధించిన ముడి సరుకుల ధరలు పెరుగుతుండడంతో పనులు చేయాలంటే ఇబ్బందిగా ఉందని పిఓపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మీర్జా అక్తర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పిఓపి యూనియన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పనులను బందు చేసి సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ముడి సరుకు ధరలు పెరిగినందున పనులు నిర్వహిస్తున్న సందర్భంలో పనుల ధరలు కూడా పెంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపి వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జువ్వన్న కనకరాజు, నాయకులు అక్రమ్ ఖాన్, సిరాజ్, సంతోష్ కుమార్ వర్మ, రఫిక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఉండండి..కలిసి ముందుకు సాగండి

మొదటి పేజీ తరువాయి..

మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన ప్రజాపాలన అని, ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణనికి ఇప్పటికే తొమ్మిది వేల కోట్లు ఖర్చు చేశామన్నారు., మహిళ శక్తి పేరుతో 23 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు, మహిళల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు.

**వడ్డీలు కడుతూ సంక్షేమం దిశగా....**

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నసంక్షేమ కార్యక్రమాలు చూసి ఇతర రాష్ట్రాలు అబ్బురపడుతున్నాయని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ సర్కారు నెలకు 5 వేల కోట్లు వడ్డీ ఒకవైపు చెల్లిస్తూనే ప్రజలకు ఇచ్చిన మాట మేరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.రేషన్ కార్డులు , ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. త్వరలోనే నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు వృధా అయ్యాయని, ఇప్పటి వరకు 20 వేల కోట్లు వడ్డీ చెల్లించామని, సిద్దిపేటకు అవసరం లేకున్నా కమిషన్ల కోసం వేయి పడకల ఆసుపత్రి నిర్మించారని, అసలు సిద్దిపేటకు వేయి పడకల ఆసుపత్రి అవసరం లేదన్నారు. గత ప్రభుత్వం లో కేసీఆర్ కుటుంబ సభ్యులు అందరూ కోట్ల విలువైన ఫార్మ్ హౌస్ లు కట్టుకున్నారని కానీ పేదోళ్లకు ఇండ్లు ఇచ్చేందుకే మనసు రాలేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, రెండవ విడతగా 3500 ఇండ్లు మంజూరి చేయనున్నట్లు తెలిపారు.

**సిద్దిపేట పై ప్రత్యేక దృష్టి.....**



సిద్దిపేట మునిసిపల్ కైవసమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివేక్ తెలిపారు. పట్టణంలోడ్రైనేజీ వ్యవస్థ బాగా లేదన్న వినతులు వస్తున్నాయని, అన్నీ వార్డుల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు సీఎం తో మాట్లాడి వారం పది రోజుల్లో ప్రత్యేక నిధులు ఇప్పిస్తానన్నారు.జూబ్లీహిల్స్ లో నిర్వహించిన రీతిలో ప్రచారం చేసిన విదంగానే సిద్దిపేటలో త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు తిరుగుతామని సమస్యలు తెలుసుకుని పరిష్కరించనున్నట్లు తెలిపారు.పార్టీలు అన్నాక గ్రూప్ లు ఉంటాయని, అయినప్పటికీ పార్టీకి అవసరమైన సమయంలో కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలన్నారు.త్వరలోనే సిద్దిపేటలోని నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. కష్టపడి ప్రజల్లో తిరిగినప్పుడే సమస్యలు తెలుస్తాయని, 43 వార్డుల్లో పార్టీ కార్యాలయాలు 15 రోజుల్లోపు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం వేళలోమార్నింగ్ వాక్ చేయాలని, అప్పుడే సమస్యలు తెలుస్తాయని, ఇక మీద ఎక్కువ సమయం సిద్దిపేట కు కేటాయిస్తానని, మా నాన్న కు మంచి అనుబంధం సిద్దిపేటతో ఉన్నందున పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మన్లు మీసం మహేందర్, దేవులపల్లి యాదగిరి, నాయకులు సాకి ఆనంద్,పయ్యావుల ఎల్లం, గుర్రం అంజిరెడ్డి, ముద్దం లక్ష్మి,మామిడాల స్రవంతి, సన తదితరులు పాల్గొన్నారు.



# ఆందోళనలో పొద్దు తిరుగుడు రైతన్నలు



**రాష్ట్ర ప్రభుత్వ వాటా కొనుగోలు చేయకపోవటంతో ఇబ్బందులు**

**కొనుగోలు చేయకుంటే ఆందోళన తప్పదు**

**మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి**

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ తీరు మూలంగా పొద్దుతిరుగుడు పండించిన రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు గట్టిగా మాట్లాడితే మక్కలు, పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారాని, మార్కెట్ లలో కేంద్రాలు ప్రారంభం అయినప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం కొనే వాటా ప్రక్రియ పూర్తి అయినా, రాష్ట్ర వాటా తేలకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మచ్చ వేణుగోపాల్ రెడ్డి ,సినియర్ నాయకులు గుడాల శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులుతో కలిసి మాట్లాడారు. రైతులు ఎంతో కష్ట పడి పండించిన పొద్దు తిరుగుడు పంట మార్కెట్ యార్డులో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిందన్నారు. పొద్దు తిరుగుడు పంట ను కొనుగోలు చేయటంలో కేంద్ర ప్రభుత్వ వాటా మాత్రమే పూర్తి అయిందని, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎటు తేల్చక మార్కెట్ యార్డ్ ల్లో పొద్దు తిరుగుడు కుప్పలుగా పెట్టుకొని రైతు లు ఆందోళనతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం తో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులు గురిచేస్తుందని, వేంటనే రాష్ట్ర ప్రభుత్వ వాటా కొనుగోలు చేయాలని, లేని పక్షం లో బి ల్ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో నాయకులు వేణు, మనోజ్ గౌడ్, పర్శరాములు గౌడ్, నరేష్ సందేప్, అమర్, శ్రీకాంత్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఈనెల 21న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి**

**బూసిరెడ్డి నరోత్తమరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు**



నంగునూరు,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి): గత ఎన్ని కలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయా లని రెడ్డి సంక్షేమ సంఘం సిద్ధిపేట జిల్లా నాయకుడు, నంగునూరు మండల అధికా ర ప్రతినిధి బూసిరెడ్డి నరో త్తమ రెడ్డి డిమాండ్ చేశారు. నంగునూరు మండల కేం ద్రంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడిచినా ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోక పోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాట ఇచ్చి ఇప్పటివరకు ఏర్పాటు చేయకుండా రెడ్డి సామాజిక వర్గాన్ని మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ.అయిదు వేల కోట్ల కార్పస్ ఫండ్(మూల ధన నిధి)తో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ రెడ్డి కార్పొరేషన్ చేయకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరు సరైంది కాదన్నారు. కూలి పని చేస్తే తప్ప పూట గడవని వారు ఎంతోమంది రెడ్డి సామాజిక వర్గంలో ఉన్నారని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దశల వారీగా ఉద్యమం చేస్తామని చెప్పారు. దీంట్లో భాగంగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 వ తేదీన ఛలో కలెక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుండి రెడ్డి నాయకులు, యువకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



నంగునూరు,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి): నంగునూరు మండల పరిధిలో ని సిద్ధన్నపేట లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా సంగు శివరాం, గౌరవ సలహాదారుగా సంగు ఆంజనేయులు ఎంపికయ్యారు. నూతన అధ్యక్షునిగా సంగు రమేశ్, ఉపాధ్యక్షునిగా: యంజాల రమేశ్ , ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీధర్, కోశాధికారిగా సంగు బాలకిషన్, కార్యదర్శిగా సంగు మధు,పాలకవర్గ సభ్యులుగా కారంపూరి మల్లేశం,యంజాల భాను, సంగు రాకేశ్, పంతం శ్రీనివాస్, సంగు శ్రీనివాస్, కొక్కుల నరేశ్ కందికట్ల కనకయ్య, యంజాల రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని పద్మశాలి సామాజికవర్గ సభ్యులు, నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# మల్లేశం గౌడ్ కు రాష్ట్ర స్థాయి పురస్కారం

## హర్షం వ్యక్తం చేసిన జిల్లా పోలీసులు

సిద్దిపేట, ఏప్రిల్19(ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ గా భాద్యతలు నిర్వహిస్తున్న మల్లేశం గౌడ్కు రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంలో విశేష సేవలు అందించినందుకు గాను ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్ తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్చార్జిగా పనిచేసిన కాలంలో మల్లేశం గౌడ్ చూపిన అద్భుతమైన నాయకత్వ పటిమ, అంకితభావాన్ని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగున ఉన్న పిల్లల రక్షణ కోసం ప్రాణహితంగా పనిచేసే అధికారుల




సేవలు , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బృందాలను ఎంతో అభినందనీయమని కొనియాడారు.

# ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు

దౌల్తాబాద్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి): దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసిన అభిమాన బృందం. అనంతరం



ఆయన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవా లని నా జీవితం పూర్తిగా దుబ్బాక ప్రజల కోసం తరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్, తిరుమలాపూర్ సర్పంచ్ బండారులాలు, పలు గ్రామాల సర్పంచులు పెరుమండ్ల నర్సింలు, దాసు, జాంగిరవ్వ మల్లేష్,ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, ఏఎంసి డైరెక్టర్ పడాల మల్లేశం, కాసిం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన



కార్యదర్శి మల్లారెడ్డి, మాజీ సర్పంచులు భద్రయ్య, ఆది వేణుగోపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, నందం, రైతన్న, అంజత్, నియోజకవర్గ యూత్ నాయకులు బాల్ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.





# సమాజ సేవలో ముందుండాలి

### షాబోద్దీన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి

సిద్దిపేట, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): సమాజ సేవలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుండాలని జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి సూచించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఇదే బాటలో నాయకులు, కార్యకర్తలు నడవాలన్నారు. ఆదివారం నాడు డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి.షాబుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి వివేక్ నియోజకవర్గ ఇంచార్జి పూజల






హరికృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు,మజ్జిగ వితరణ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని, అందులో భాగంగా పాత బస్టాండ్ వద్ద ఎండి షాబుద్దీన్ ఏర్పాటు చేసిన చెలివేంద్రం, మజ్జిగ వితరణ ఎంతోమంది దాహాన్ని తీర్చి వారి ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ఇలాగే కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ముందుకొచ్చి వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఇలాంటి కేంద్రాలను మరిన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, కలీం, మీసం మహేందర్, ముద్దం లక్ష్మి, మాజీద్ ఖాన్, .అహ్మద్, జానీ, సజ్జు, షఫీ, బొమ్మల శేఖర్, మహేందర్ , గబ్బర్, మోస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాల బారిన పడవద్దు




## ఇన్ స్పేర్ గ్లోబల్ ఫౌండేషన్

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా 3 కే రన్

గజ్వేల్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలని లక్ష్యంగా పెట్టుకొని ఇన్ స్పేర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 3కే రన్ నిర్వహించారు.ఫౌండేషన్ మూడో వార్షికోత్స వం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ రన్లో యువతి యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చు కోవాలని, డ్రగ్స్కు దూరంగా ఉండాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. గజ్వేల్ అదనపు సి.ఐ ముత్యం రాజు ముఖ్య అతిథిగా హాజరై 3 కే రన్ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల బా రిన పడకుండా ముందస్తుగా అవగాహన కల్పించడం చాలా అవసర నన్నారు. ఇ లాంటి కార్యక్రమాలు సమాజంలో చైత న్యాన్నిపెంపొం దిస్తాయన్నారు. మరో సందర్భంలో మాదకద్రవ్యాల నిర్మూలన కు ప్రజలం దరూ కలిసికట్టుగా పనిచే యాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయన్నారు.రన్ ముగిసిన అనంతరం విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రశంస పత్రాలు అందించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్, డాక్టర్ నరేష్ బాబు,డాక్టర్ లింగం,టీచర్ మల్లికార్జున్, ఇన్ స్పేర్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమాజంలో నిరంతర అవగాహన కార్యక్రమాలు అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,వైద్యులు,పోలీస్ సిబ్బంది, మహిళలు,ఇన్ స్పేర్ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కల్లూరి నర్సింలు



చిన్నకోడూరు, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షు డిగా కిష్టాపూర్ గ్రామానికి చెం దిన కల్లూరి నర్సింలు నియ మితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షురాలు తూము కుంట ఆంక్షారెడ్డి నర్సింలును మండల పార్టీ అధ్యక్షుడుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచే శారు .గతంలో ఉన్న మండల అధ్యక్షుడు పార్టీ మారడం వల్ల ఖాళీల గా ఉండటంతో పార్టీ కార్యకలాపాలకు ఇబ్బంది అవుతున్నందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వివరించగా ,టీపీసీసీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గా నర్సింలును నియమించారు.ఈ సందర్బంగా నూతనంగా నియకమైన నర్సింలు మా ట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుకోసం పనిచేస్తా అన్నారు.

## దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### చలివేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్




మిరుదొడ్డి, ఏప్రిల్ 19, ( ప్రజా జ్యోతి ) : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని మిడిదొడ్డి మార్కెట్ యార్డులో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం, మార్కెట్ యార్డులోని రైతులకు త్రాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మిరుదొడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ప్రకటించిందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పొద్దుతిరుగుడు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నర్ర రాజిరెడ్డి, నేరండ్ల భూమా గౌడ్, అగురం కనకరెడ్డి, గజ్జల సాయిలు, ఎనుగంటి కిష్టయ్య, రామకృష్ణ , కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి పేద విద్యార్థులకు చేయూత

### పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోల్లిబత్తుల దేవదాస్



గజ్వేల్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో పద్మశాలి కుల బాంధవుడు సామల శ్రీదేవి,నర్సింలు కుమారుడు ప్రణయ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించినౌదుకు పద్మశాలి సేవా సంఘం తరపున సామల ప్రణయ్ నీ అభినందించి, శాలువాతో సత్కరించి, నగదు రూ.3,000 వేలు అందించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోల్లిబత్తుల దేవదాసు మాట్లాడుతూ గత ఆరు నెలల క్రింద ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పద్మశాలి కులంలో పేద విద్యార్థిని,విద్యార్థులకు చేయూత కార్యక్రమంలో భాగంగా సాముల ప్రణయ్ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించినందుకు పద్మశాలి కులానికే గర్వకారణం అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థిని, విద్యార్థులకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని,వారికి సలహాలు,సూచనలు, ఇవ్వడానికి ,పిల్లలలో సృజనాత్మకత శక్తిని ప్రోత్సహించడానికి కృషి చేస్తామన్నారు. ఉన్నత చదువులు చదవడం వల్ల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని,కొంతమంది కుటుంబ ఆర్థిక స్తోమత లేక చదువులు మధ్యలో ఆపివేసిన వారూ మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు. అలాంటివారికి పద్మశాలి సేవ సంఘం చేదోడు,వాదోడుగా ఉండి వారిని ప్రోత్సహించడానికి భవిష్యత్ ప్రణాళికలు తయారు చేస్తున్నమని, పేద విద్యార్థిని, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలో ఆగిపోతే మమ్ములను సంప్రదించాలని సూచించారు.పదవ తరగతి,ఇంటర్మీడియట్, డిగ్రీ గ్రాడ్యుయేషన్ ఉన్నత చదువులలో కష్టపడి చదివిన వారికి పేద,నిరుపేద విద్యార్థులకు చేయూత కార్యక్రమం క్రింద పద్మశాలి సేవ సమాజం తరపున అభినందన సభను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ పద్మశాలి కుల పెద్దలు తుమ్మ శ్రీను,గుండు కృష్ణ, గుండు లక్ష్మణ్,గుజ్జు వెంకటేశం,మంగళపల్లి సత్యనారాయణ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి గాడి పల్లి బలరాం,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్,జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు కోశాధికారి దేవసాని హనుమన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ లో పలువురు చేరిక



నంగునూరు, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గంగుల రవి వర్ధోల్ సంతోష్ ఆదివారం నాడు టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి నంగునూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఏఎం సి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసే ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బస్వరాజ్ రాములు రాజు చంద్రం కృష్ణ ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

# దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు సేవచేయడంలోనే తృప్తి



### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### తుక్కాపూర్ స్మృతి వనంలో ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

తొగుట, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంలోనే తనకు సంతృప్తి ఉంటుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో గల చెరుకు ముత్యంరెడ్డి స్మృతి వనంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నాయకుల మధ్య కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను కార్యకర్తల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, కార్యకర్తల అభిమానమే తన రాజకీయ జీవితం ముందుకు సాగుతుందని, స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తన రాజకీయ జీవితం పూర్తిగా దుబ్బాక ప్రజల కోసం పనిచేస్తానని తెలిపారు. తన జన్మదిన వేడుకలకు హాజరైన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి,(అమర్), చేగుంట ఏఎంసీ చైర్మన్ తాడెం వెంగళరావు, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, బూస నిరంజన్ రెడ్డి, యేన్నం భూపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, రవీందర్, తాండ్ర విజయపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, స్వామి,సంద్రుగు శ్రీకాంత్, ప్రవీణ్, నరసింహులు గౌడ్, సిద్ది శ్రీనాకర్ రెడ్డి, గంట రవీందర్, గోపాల్, బండారు లాలు, కర్నాల శ్రీనివాస్ రావు, మాసంపల్లి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉప్పలయ్య, తిరుపతి కాంగ్రెస్ కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటి జాతీయస్థాయికి ఎదగాలి

**ఇక్కడి మట్టిబిడ్డ బ్లూ జర్సీ వేసుకోవాలి**

**వచ్చే యేడు నుండి ఉమెన్స్ క్రికెట్ టోర్నీ**

**నిజ జీవితంలోనూ ఆల్ రౌండర్ గా ఎదగాలి**

**ఉత్కంఠగా ఫైనల్ పోరు**

**బహుమతులు అందించిన మాజీ మంత్రి హరీష్ రావు**




సిద్దిపేట, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):- సిద్దిపేట మట్టి బిడ్డ ఇండియా టీమ్ లో ఆడలన్నదే నా కల అని ఇందుకోసం ఎలాంటి సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి ,ఎం ఎల్ ఏ హరీష్ రావు స్పష్టం చేశారు. ఇక్కడున్న వసతులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే పలువురు క్రీడాకారులు రంజీ ట్రోఫీ, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారని, కానీ ఇక్కడి క్రీడాకారుడు ఇండియా క్రికెట్ జాతీయ జట్టుకు ఎంపికై బ్లూ జర్సీ వేసుకోవాలన్నదే నా కల అన్నారు. ఆదివారం నాడు సిద్దిపేట స్టేడియం లో జరిగిన కెసిఆర్ ట్రోపి క్రికెట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా హరీష్ రావు విజేత లకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ క్రికెట్ టోర్నీ పేరుతో లోకల్ టాలెంట్ ను వెలికి తీసేందుకు ఐదు సీజన్ లు టోర్నీలు నిర్వహించామన్నారు. క్రికెట్ అంటే కేవలం ఒక ఆట మాత్రమే కాదని ఒక కమ్యూనిటీ అన్నారు.అందరూ కలిసికట్టుగా ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని క్రికెట్ చాటి చెబుతుందన్నారు.నేటి యువత కూడా ఒకరిపై ఒకరు కోపతాపాలు లేకుండా, కలిసికట్టుగా నడిచి ఒకరికొకరు సాయం చేసుకుంటూ జీవితంలో స్థిరపడేందుకు ప్రయత్నించాలన్నారు. స్నేహం అంటే ఆటలకు, పార్టీలకు, టూర్ల కు మాత్రమే పరిమితం కావద్దని, స్నేహం అంటే జీవితాంతం తోడునీడగా ఉండాలన్నారు. క్రికెట్ లోనే కాదు నిజజీవితంలో కూడా మీరు ఆల్ రౌండర్లుగా మారాలన్నారు.

### నిరంతర సాధనతోనే విజయం...



నిరంతర సాధన ద్వారానే విజయం సాధ్యమవుతుందని మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు. సిద్దిపేట గ్రౌండ్ లో ఆడిన తిలక్ వర్మ , ఒక ఆటో డ్రైవర్ కొడుకైనా సిరాజ్ టీమ్ ఇండియాలో కీలకంగా ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. కొన్ని ఏళ్లపాటు ఇండియాకు కెప్టెన్గా వ్యవహరించిన అజారుద్దీన్ సిద్దిపేట లో జరుగుతున్న కేసిఆర్ టోర్నమెంట్ను ఈ గ్రౌండ్ ని చూసి ఆశ్చర్యపోయారని, అలాంటి సౌకర్యం కలిగిన మైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని,నిరంతర సాధన చేయాలన్నారు.

### వచ్చే యేడు నుండి ఉమెన్స్ క్రికెట్ టోర్నీ....

ఎక్కడ కూడా రాజీ పడకుండా ప్రతి సంవత్సరం టోర్నమెంటు నిర్వహిస్తున్నామని ,ఇక రాబోయే సీజన్ లో ఉమెన్ క్రికెట్ టోర్నీ కూడా నిర్వహించున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. సిద్దిపేట లో సత్తా కలిగిన మహిళ క్రీడాకారులు ఉన్నారని అందుకోసమే వచ్చే సీజన్ లో ఉమెన్స్ టోర్నీ కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. సీజన్ -5 లో 92 జట్లు, 1380 క్రీడాకారులు 23 రోజుల పాటు ఉత్సాహం గా సాగిందని,. విన్నర్స్ కు లక్ష రూపాయలు ప్రైజ్ మని, రన్నర్స్ కి 50వేల ప్రైజ్ మని ఇచ్చామన్నారు.

### సూపర్ ఓవర్... అనుక్షణం ఉత్కంఠ....



కేసీఆర్ క్రికెట్ టోర్నీ సీజన్ -5 ఫైనల్ పోరు అత్యంత రసవత్తరంగా సాగింది. గణేష్ నగర్ 11, కింగ్స్ ఖాధర్ పుర మధ్య తీవ్ర ఉత్కంఠ మధ్య మ్యాచ్ జరిగింది.ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో జరిగిన ఫైనల్ పోరులో ఇరు జట్లు సమాన స్కోర్ చేయటంతో మ్యాచ్ టై అయ్యింది. ఫలితాన్ని తేల్చేందుకు సూపర్ ఓవర్ ను నిర్వహించగా గణేష్ నగర్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్స్ గా నిలిచిన కింగ్స్ జట్టుకు 50 వేల ప్రైజ్ మని బహుమతి , విన్నర్ జట్టు గణేశ్ నగర్ జట్టుకు లక్ష రూపాయల ప్రైజ్ మని బహుమతిని అందచేశారు.

# అవకాశం కల్పించండి

సిద్దిపేట రూరల్,ఏప్రిల్ 19 , (ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీకి మూడు దశాబ్దాలకుపైగా సేవలందించిన గుర్రం అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ పదవి కేటాయించాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 35 ఏళ్లుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ ఎన్నో ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నుండి మండల స్థాయి వరకు పలు బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించాన న్నారు.మాచాపూర్ సర్పంచ్గా సేవలందించడంతో పాటు చింతమడక ఎంపీటీసీ, సిద్దిపేట రూరల్ జడ్పీటీసీగా కూడా పోటీ చేసి ప్రజలకు చేరువగా ఉన్నానని చెప్పారు. పార్టీ కష్టకాలంలోనూ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదని తెలిపారు.తాను రైతు కుటుంబానికి చెందినవాడినని, రైతుల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉందని పేర్కొన్న అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ పదవి ద్వారా రైతులకు మరింత సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సేవలు, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన గుర్తింపు ఇవ్వాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు రిక్కల మహేందర్ రెడ్డి,కోడారీ మల్లారెడ్డి, దుర్గయ్య, గూడా మహిపాల్ రెడ్డి, కామర్లపల్లి మల్లారెడ్డి, సర్పంచ్ ప్రేమలత యాదగిరి దుర్గం శ్రీనివాస్ రాజయ్య ఎల్లారెడ్డి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదలతో చదవాలి

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి: విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదలతో చదవాలని 20వ వార్డు కౌన్సిలర్ ఎండి రియాజుద్దీన్ అన్నారు. ఆదివారం 20వ వార్డులో ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తిచేసిన ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాలల విద్యార్థులను సన్మానించే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి దిశగా ఇలాంటి సన్మానాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని, వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జుబేర్ హుస్సేన్ సాబ్, మాషూక్ రబ్బానీ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పదవులు పొందాలి

### భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ వెంటే

### ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



దుబ్బాక, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి): తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ నిత్యం ప్రజా సేవకు పరితపిస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షించారు. ఆదివారం నాడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ప్రజల కోసం తండ్రి ముత్యంరెడ్డి ఆశయ సాధనలో అనుక్షణం నడుస్తున్న శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇటీవలి దుబ్బాక మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ హవా చూపించి పార్టీకి దుబ్బాక గడ్డపై తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చారని, భగవంతుడి ఆశీస్సులతో ఇలాగే ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. తదనంతరం తన జన్మదినం సందర్భంగా తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేసేందుకు తను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.






# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు





దౌల్తాబాద్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి ): పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ 2026 తరగతులు ఘనంగా నిర్వహించారు బిజెపి మండల పార్టీ దేవుడు లావణ్య నరసింహారెడ్డి. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ శక్తివంతం, సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలపై నాయకులు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింత సంతోష్, దిశ మెంబర్ బాగన్న గారి రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమా రెడ్డి హాజరై ప్రసంగించారు. వారు పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పోతురాజు కిషన్, మాజీ ఎంపీపీ రామస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కర్ణాకర్, ఉపాధ్యక్షులు మిర్గం రమేష్, బోటక లక్ష్మణ్, మాజీ ఉపాధ్యక్షులు గడ్డమీ స్వామి, మండల కార్యదర్శి కిషన్ డాక్టర్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, శక్తి కేంద్రం ఇంచార్జ్ బోరింగ్ శీను, భూత అధ్యక్షులు కుమార్ స్వామి గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

